# దుగ్గేరు గిరిజనోద్యమ ముద్దుబిడ్డ కా॥ జెన్ని తిరుపతి వర్ధంతి సభ



వర్ధంతి సభకు హాజరైన గిరిజన, ప్రజానీకం; సభలో ప్రసంగిస్తున్న కా॥ వర్మ

**దుగ్గేరు, 17-11-20 :**

1999 నవంబర్ 17న మక్కువ మండలం దుగ్గేరు  గిరిజన గ్రామంపై భూస్వామ్య, పెత్తందారీశక్తులు దాడిచేసి కా॥జెన్ని తిరుపతిని హత్యచేశారు.

దుగ్గేరులో 17-11-2020న జరిగిన కా॥ జన్ని తిరుపతి 21వ వర్ధంతి సభకు రైతుకూలీసంఘం(ఆం.ప్ర) విజయనగరం జిల్లా అధ్యక్షులు కా॥ ఊయక ముత్యాలు అధ్యక్షత వహించారు. సంఘం నాయకత్వంలో 1991 సం॥నుండి ఫారెస్టువాళ్ళ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, సంతల్లో షావుకార్ల దోపిడీని నిలదీస్తూ జరిపిన పోరాటాన్ని  ఆయన వివరించారు. భూస్వామ్య పెత్తందారీ వర్గాల దాడిని  త్రిప్పికొట్టడంలో ప్రజల పాత్రను మరవలేమన్నారు.

సభకు ముఖ్యవక్తగా హాజరైన రైతుకూలీ సంఘం(ఆం.ప్ర) రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥దంతులూరి వర్మ మాట్లాడుతూ గిరిజనుల్లో పెరిగిన సంఘ చైతన్యాన్ని సహించలేక భూస్వామ్య, పెత్తందారీ వర్గాలకు ఆనాటి పాలకులు, అధికారులు, దోపిడీశక్తులు అందరూ తోడై పెరుగుతున్న గిరిజనోద్యమాన్ని నాశనం చేయడానికి పూనుకున్నారని గుర్తుచేస్తూ ఈనాటికి కూడ వాళ్ళ నిరంతర కుట్రలు, కుతంత్రాలు ఆగిపోలేదని, పాలకులు, పార్టీలు మారినా ఇవే విధానాలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా గిరిజనులు నిలబడి సంఘాన్ని కాపాడుకుంటున్నారని గుర్తుచేశారు.

ఈ సభలో ఇంకా రైతుకూలీసంఘం (ఆం.ప్ర) జిల్లా  నాయకులు కా॥బొత్స నర్సింగరావు, కా॥పి.శ్రీనునాయుడు, కా॥ఎం. భాస్కరరావు, గిరిజన విద్యార్థి యువజన సంఘం జిల్లా కన్వీనర్ కా॥కొండతామర సోమేష్ తదితరులు మాట్లాడారు. కరోనా కష్టకాలంలో కూడా సాలూరు, మక్కువ, పార్వతీపురం, పాచిపెంట తదితర మండలాల నుండి 600 మంది ఈ సభకు హాజరైనారు. గిరిజన కళాకారులు పాడిన పాటలు సభను ఉత్తేజ పరిచాయి.

★ ★ ★